సూర్య
దినపత్రిక
www.suryaa.com
శుక్రవారం 08, డిసెంబర్ 2023








తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా భట్టి విక్రమార్క, మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ప్రమాణస్వీకారం

# ఇంతింతై... వటుడింతై...

## భట్టి డిప్యూటీ సీఎం అయ్...!

సూర్య బ్యూరో/మధిర మేజర్ న్యూస్)...
భట్టి విక్రమార్క తెలంగాణ రాజకీయాల్లో పేరున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. 2009, 2014, 2018, 2023 ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ సమయంలో ముఖ్యమంత్రులైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డికి సన్నిహితుడిగా భట్టికి పేరుండేది.

**భట్టి రాజకీయ ప్రస్థానం..**

- డిప్యూటీ సీఎంగా ఆయన వ్యక్తిగత, రాజకీయ జీవిత విశేషాలు.
- జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు అవ్వడంతో.... జిల్లా అభివృద్ధి సాధిస్తుందని రాజకీయ ప్రముఖుల ఆశాభావం..

2 లో..





# రాజకీయ చాణక్యుడు మంత్రి తుమ్మల

అపార అనుభవజ్ఞులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో ..
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పనిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రుల వద్ద పని చేసిన అపార మైన అనుభవం ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తుమ్మల నాగేశ్వరరావు వయసు 70 సంవత్సరాలు. అయిన స్వగ్రామం భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగుల పల్లి. స్వతహాగా రైతుకుటుంబం, విద్యార్హతబీ బి కామ్ అనుభవంబీ- ఐదుసార్లు ఏమల్యేగా గెలిచారు. 1985 నుంచి 1988 వరకు ఎన్టిఆర్ మంత్రి వర్గంలో చిన్న నీటి పారుదల శాఖ మంత్రి గా 1994 నుంచి 1999 వరకు వరుకు ఎన్ టి ఆర్, చంద్రబాబు మంత్రి వర్గలో చిన్న నీటి పారుదల, ఎక్సయిజ్ శాఖ మంత్రిగా వున్నారు.



# పొంగులేటి పేరెత్తగానే కేరింతలు...

2 లో..



- మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవంలో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం
- తెలంగాణ మూడో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో శ్రీనివాసరెడ్డికి చోటు

# ఇంతింతై... వటుడింతై...





ఈ సాన్నిహిత్యం వల్లనే ఆయన కాంగ్రెస్ హయాంలో 2009-11 మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చీఫ్ విప్‌గా, 2011-14 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు డిప్యూటీ స్పీకర్ వంటి కీలక పదవులను కూడా చేపట్టారు. వైఎస్సార్‌ని రాజకీయ గురువుగా భావించే భట్టి విక్రమార్క.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ప్రమాణం స్వీకారం చేశారు. మల్లు అకండ, మల్లు మాణిక్యం దంపతులకు 15 జూన్ 1961న మల్లు భట్టి విక్రమార్క జన్మించారు. ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం. హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుండి గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఆయనకు ఇద్దరు సోదరులు ఉన్నారు. అనంత రాములు మల్లు, మాజీ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి. మల్లు భట్టి విక్రమార్కకు నందినితో వివాహం జరగ్గా.. సూర్య విక్రమాదిత్య, సహేంద్ర విక్రమాదిత్య అనే ఇద్దరు కుమారులున్నారు.

1990-92 వరకు ఆంధ్రా బ్యాంక్ డైరెక్టర్‌గా మల్లు భట్టి విక్రమార్క పనిచేశారు. 2000-2003 వరకు పీసీసీ సెక్రటరీగా కొనసాగారు. 2009లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మల్లు భట్టి విక్రమార్క, తొలుత 2007లో జరిగిన ఖమ్మం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2009 వరకు ఎమ్మెల్సీగా కొనసాగిన భట్టి అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2009లో చీఫ్ విప్ అయ్యారు. భట్టి 4 జూన్ 2011న ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుంచి మూడోసారి కూడా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బోడేపూడి వెంకటేశ్వరరావు తర్వాత మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన రెండో వ్యక్తిగా భట్టి నిలిచారు. 18 జనవరి 2019న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 2వ తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నాయకుడిగా మల్లు భట్టి విక్రమార్కను నియమించారు.

2018లో మధిర నుంచి గెలిచిన భట్టి ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో ప్రజాగొంతుకగా ప్రభుత్వంపై ప్రశ్నలు ఎక్కుపెడుతూ ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. సీఎల్పీ నేతగా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తనదైన పాత్ర పోషించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వారికి అభయహస్తం ఇచ్చారు. ఖమ్మం జిల్లా నుంచే కాంగ్రెస్ గాలి వీచిందన్న ప్రచారంతో ఒకే పార్టీ నుంచి రాజకీయ దిగ్గజాలు బరిలో దిగి గెలవడంతో జిల్లాకు హైకమాండ్ సముచిత ప్రాధాన్యం ఇస్తుందనే ప్రజల అభిప్రాయాలు నిజం అయ్యాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మం జిల్లా పైనే ఉంది. మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్త కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. దింతో వారి అభిమానులు, ఖమ్మం జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక జిల్లా నుంచే ముగ్గురు మంత్రులు అవ్వడంతో జిల్లా కూడా అభివృద్ధి సాధిస్తుందని రాజకీయ ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నీట మునిగిన లక్షలు

- అధికారుల నిర్లక్ష్యానికి లక్షల మిషనరీ నీళ్ళపాలు
- తుఫాను సూచన ఉన్నా రక్షణ చర్యలు సూన్యం
- బాద్యులెవరూ...చర్యలు ఎవరిపై



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో లక్షలు నీట మునిగాయి. అవును మీరు చదువుతున్నది నిజమే వివరాలు కావాలా అయితే ఈ వార్త చదవండి,గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి రోజుకు కోట్లను సంపాదించే, లక్షల విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు నీట మునిగాయి. ఓ వైపు తుఫాను హెచ్చరికలు వాతావరణ శాఖ చేస్తున్న అధికారులు ఎందుకు గమ్మునుండారో తెలియదు కాని, సుమారు రూ. 60లక్షలు విలువ చేసే డ్రిల్లింగ్ మిషన్ నీట మునిగిపోయింది. దానిని బయటకు తీయాలంటే నీరు తోడాలి మరి,కాని నీటీని తోడాల్సిన మోటార్లు సైతం నీళ్ళలోనే మునిగాయని తెలుస్తుంది. ఇంత నిర్లక్ష్యానికి బాద్యులెవరూ,అధికారులు ఎవరిపై చర్యలు తీసుకుంటారో చూడాలిమరి,కింది స్థాయి సిబ్బంది చిన్న తప్పు చేసినా వివరణలు, షోకాజ్ నోటీసులు, సస్పెండ్ లు చేసే అధికారులు దీనికి ఎవరిని భాద్యులు చేస్తారో తెలియాలి. మిషనరి నీట మునిగిన విషయంపై ఓసి పి. ఓని వివరణ కోరగా డ్రిల్లింగ్ అనంతరం బ్లాస్టింగ్ జరిగిందని అనంతరం వర్షం రావటంతో బయటకు తియ్యలేదన్నారు. నీటిలో ఉన్నప్పుడు స్టార్ట్ చేయ్యటం కుదరదన్నారు.

## రాజకీయ చాణక్యుడు మంత్రి తుమ్మల



1999 నుండి 2004 వరకు చంద్రబాబు మంత్రివర్గంలో భారీ నీటి పారుదల,రోడ్లు, భవనాలు శాఖ మంత్రి గా చేశారు. 2015 నుండి 2018 వరకు కే సీ ఆర్ మంత్రి వర్గంలో రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గా పని చేశారు. గురువారం 2023 డిసెంబర్ 7 వ తేదీ మరోసారి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మంత్రివర్గంలో మరోసారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పుడున్న మంత్రి వర్గంలో అత్యధిక వయస్కుడు, ఎక్కవ సార్లు, ఎక్కువ మంత్రిత్వశాఖ భాద్యతలు చేసిన ఏకైక వ్యక్తి మన తుమ్మల నాగేశ్వరరావు గ మాత్రమే. తుమ్మల ఏ శాఖ బాధ్యతలు స్వీకరించిన ఆ శాఖే కే పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న మంత్రి గా పేరుంది. ఈసందర్భంగా మంత్రి గా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు ను పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



## అకాల వర్షం ప్రాణం తీసింది

- రూ. 15లక్షల నష్టంతో గుండెపోటుతో ఆదిలక్ష్మి మృతి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పొట్టకూటి కోసం బాతులు పెంచుకుంటూ ఊరూరు తిరుగుతూ బ్రతికే కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ఎన్. టి. ఆర్ జిల్లా జగ్గయపేటకు చెందిన పేరం ఆదిలక్ష్మి (68) మండల పరిదిలోని కిష్టాపురం గ్రామంలో బాతుల పెంపకం కోసం గత కొన్ని రోజుల క్రితం వచ్చి వరి



పొల్లాలో షెడ్డు నిర్మించుకుంది, తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా భారీగా కురిసిన వర్షాలకు సుమారు 13 వేల బాతు పిల్లలు మృతి చెందటంతో,సుమారు రూ. 15 లక్షలు మేరకు నష్టం వాటిల్లిందని, గుండె బరువెక్కిన ఆదిలక్ష్మి గుండె పోటు తో మృతి చెందినట్లు మృతిరాలి బంధువులు తెలిపారు.

## పొంగులేటి పేరెత్తగానే కేరింతలు...



**ఖమ్మం, సూర్య బ్యూరో ..**

తెలంగాణ మూడో శాసనసభ ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే వేదిక కేరింతలతో హెూరెత్తింది. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే ఎల్బీ స్టేడియం ఒక్కసారిగా కేరింతలతో దద్దరిల్లింది. గవర్నర్ తమిళిసై రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయించిన వెంటనే పొంగులేటి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం నేరుగా వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు పొంగులేటి అభివాదం చేసి...ఆశీర్వాదం తీసుకున్నారు.



## ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభినందించిన మేకల మల్లి బాబు యాదవ్



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను గురువారం అభినందించారు. ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కోరం అఖండ విజయం సాధించటంతో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బొమ్మిడి శ్రీను యాదవ్, చెన్ను వెంకటరమణ, బాలిని శ్రీశైలం, పల్లెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఏ రాందాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కోసూరి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

వైరా ఎం ఎల్ ఏ మాలోతు .రాందాస్ నాయక్ ని ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి. శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి గా రేవంత రెడ్డి కేబినెట్ లోని పాలేరు ఎం ఎల్ ఏ పొంగిలేటి.శ్రీనివాసరెడ్డి నీటిపారుదల శాఖ,ఖమ్మం ఎం ఎల్ ఏ తుమ్మల.నాగేశ్వరావు రోడ్లు భవనాల శాఖ,మధిర ఎం ఎల్ ఏ బట్టి.విక్రమార్కకు రెవిన్యూ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట కొల్లిపాక.వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి,రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ క్యాబినెట్లో ముదిరాజ్‌లకు తీవ్ర అన్యాయం

### -ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలి

### -ఖమ్మం జిల్లా అధ్యక్షులు లేళ్ళ లక్ష్మణ్ ముదిరాజ్ డిమాండ్



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 7 ఖమ్మం నగరం తరాలు మారినా ముదిరాజ్ ల తలరాతలు ఏ మాత్రం మారలేదని ఖమ్మం జిల్లా మన ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు లేళ్ళ లక్ష్మణ్ ముదిరాజ్ ఒక ప్రకటన లో తెలియ జేశారు నూతన ప్రభుత్వం లో మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిని వాకాటి శ్రీహరి ముదిరాజ్ నేడు మంత్రి వర్గం లో చోటు కల్పిస్తారుని అని యావత్తు ముదిరాజ్ సమాజం ఎదురు చూసింది నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో ఒక్కగాని ఒక ఎమ్మెల్యే శ్రీహరి మంత్రి పదవి వస్తుంది లే అనుకున్నాము కానీ ఆయన ఊసేలేదు ఇకనైనా రేవంత్ రెడ్డి మేలుకొని తన పరిపాలనలో ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పించాలని ఖమ్మం మన ముదిరాజ్ యువత తరుపున డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో ముదిరాజ్ లా ఆగ్ర ఆవేశాలకు గురి కాక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.

# ప్రజల మనిషి శ్రీహరి యాదవ్

### - ఆయన లేని లోటు తీర్చలేనిది

### - చిత్తారు శ్రీహరి యాదవ్ 12వ వర్ధంతి కార్యక్రమంలో వక్తల ఘన నివాళి



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)

చిత్తారు శ్రీహరి యాదవ్ ప్రజల మనిషి అని, ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజల మనసును గెల్చుకున్నారని పలువురు వక్తలు ఘనంగా నివాలర్పించారు. అఖిల భారత యాదవ్ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక చిత్తారు శ్రీహరి యాదవ్ జిల్లా కార్యాలయంలో గురువారం చిత్తారు శ్రీహరి యాదవ్ 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ శ్రీహరి యాదవ్ యాదవ్ సంఘ పటిష్టానికి, సంఘ పురోభివృద్ది కి శ్రమిస్తూ అసువులు భాశారని పేర్కొన్నారు. ఆయన లేని లోటు ఎంతగానో కనిపిస్తుందని, ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలన్నారు. అంతకముందు శ్రీహరి యాదవ్ చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యూత్ అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్, గొర్రెల పెంపకం దారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు, యాదవ్, పొదుల సతీష్ యాదవ్ , తెల్లబోయిన రమణ యాదవ్, పొదిల తిరుపతిరావు, కన్నబోయిన రవి యాదవ్ , ఎల్ఐసి శ్రీను, భూపతి యాదవ్, మండేశ్రీనివాస్ యాదవ్, వాకధాని విజయ్ , వాకధాని రఘుపతి యాదవ్, పంకు మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర చట్టం కోసం పోరాడుతా! : ఎంపీ నామ నాగేశ్వరరావు

### -నేను రైతు బిడ్డనే.. నాకూ రైతన్నల కష్టాలు తెలుసు : ఎంపీ నామ

### -పార్లమెంట్ సాక్షిగా రైతు చట్టాలపై పోరాడా..ఎంపీ నామ

### -పార్లమెంట్ అఖిల పక్ష సమావేశం లోనూ ప్రస్తావించా: నామ

### -న్యూఢిల్లీలో ఎంపీ నామ నాగేశ్వరరావుకు ఖమ్మం నుంచి వెళ్లిన ప్రతినిధి బృందం మెమోరాండం



న్యూఢిల్లీ / ఖమ్మం డిసెంబర్ 07 : సూర్య (మేజర్ న్యూస్)

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం నుంచి వెళ్లిన ప్రతినిధి బృందానికి స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావును కలిసి మెమోరాండం అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తాను రైతు బిడ్డనని, వ్యవసాయం కోసం రైతు, కూలీలు ఎంత కష్ట పడతారో తాను ఎంతో దగ్గరగా చూశానన్నారు. అప్పులు చేసి,తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకునే వారని అన్నారు. అందుకే పార్లమెంట్ లో ఎన్నో సార్లు రైతు వ్యతిరేక చట్టాలను , మోటార్లకు మీటర్లను అడ్డుకోవడం జరిగిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకైనా అన్నదాతల సమగ్ర వ్యవసాయ చట్టం కోసం చేయని పోరాటం లేదన్నారు. తాజాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు జరిగిన అఖిల పక్ష సమావేశం లో కూడా రైతు చట్టాల గురించి పార్లమెంటులో చర్చించాలని కేంద్రాన్ని కోరిన సంగతిని గుర్తు చేశారు.రైతుకు గిట్టుబాటు ధరకు సంబంధించిన చట్టం పై కూడా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చర్చించాలని కూడా తాను కోరినట్లు నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని. రోజుకు 600 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్ల నిధులు కేటాయించాలని. ఉపాధి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, దళిత గిరిజన పై జరుగుతున్న దాడులని నివారించాలని, దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని తదితర సమస్యలపై ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేయగా ఎంపీ నామ సానుకూలంగా స్పందించి, వారికి భరోసా ఇచ్చారు. ఎంపీ నామ ను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘంతో పాటు కెవిపిఎస్ నాయకులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు , నందిపాటి మనోహర్, సాగర్, కెవి రెడ్డి, తేలపోలు రాధాకృష్ణ, కే లక్ష్మణరావు, వేణు, బంధం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## తుఫాన్ వల్ల దెబ్బతిన్న అరటి తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం అందించాలి

### -తెలంగాణ రైతు సంఘం



వైరాసూర్యమేజర్ న్యూస్:ఃః-

తుఫాన్ వల్ల దెబ్బతిన్న అరటి తోటలకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.గురువారం వైరా మండలం లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో సోమవారం, మంగళవారము ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పండ్ల తోటలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అరటి గెలలు కోత దశలో పంట పూర్తిగా క్రిందకు పడిపోయింది అని అన్నారు, పలు ప్రాంతాల్లో ఇతర పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు పంట దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడింది అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా వెంటనే సమగ్ర సర్వే జరిపి రైతులకు పరిహారం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబశివరావు , నారికొండ అమరేంద్ర, యనమద్ది రామకృష్ణ, వల్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా పెండిగ్ పనులు పూర్తి చేయాలి



- ఎప్పటికీ నియోజకవర్గ ప్రజలతోనే ఉంటా
- నాకు ఓట్లు వేసిన వారి పక్షాన పోరాడుతా
- మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలతో పెండింగ్ లో ఉన్న 2500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. గురువారం పట్టణంలోని మసీద్ రోడ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 85 ఫంక్షన్ హాల్ లు, హాస్పటల్స్ ,పలు అభివృద్ధి పనులు పూర్తయి ఉన్నాయని, వాటిని త్వరతిగతిన ప్రారంభించే విధంగా చూడాలని కోరారు.నాకు 91,805 ఓట్లు వేశారని, వారి పక్షాన నిలబడుతూ ప్రతిపక్ష హోదాను సామర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. నియోజకవర్గానికి, నాకు తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని,ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ,ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు సీనియర్ నాయకులకు మంత్రి పదవులు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది సామాజిక మాధ్య మాల్లో బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఫోన్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారని,కార్యకర్తలుఆందోళన చెందవద్దని,తాను సత్తుపల్లి కేంద్రంగానే పనిచేస్తానని,నిరంతరం సత్తుపల్లి ప్రజలతోనే నా ప్రయాణం కొనసాగుతుందన్నారు.అభివృద్ధి చేసిన పనులన్ని ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయని,రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు తాము ఎలా అందజేశామో, కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం కూడా అలాగే అందిస్తుందని ఆశిస్తున్నానన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తుపల్లి కేంద్రం గానే పని చేస్తానని,ఎన్నికల్లో నాకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు,మీడియాకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్ రావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి,పెనుబల్లి ఎంపిపి అలెఖ్య, సదాశివుని పాలెం సర్పంచ్ తుంబూరు దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ సామాజిక ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

-ముగ్గురు మొనగాళ్లకు మంత్రి పదవులు
- సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా నుండి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పెనుబల్లి మండలం వీఎం బంజర్ రింగ్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమ సమాజ సామాజిక ప్రజా ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ముగ్గురు ప్రజా నేతలను మంత్రి పదవులు వరించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు యావత్ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేసిన తుమ్మల, భట్టి, పొంగులేటి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, షేక్ బాషా,గోగినేని రమేష్, తాళ్లూరు సురేష్, వంగ వెంకటేశ్వర్లు, అనుమల సాంబశివరావు, గోపిశెట్టి నరసింహారావు, గోదా చెన్నారావు, చంద్రశేఖర్, దిలీప్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి సీఎల్పీ నేతగా ఎన్నికై ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి కనులారా తిలకించేందుకు పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియం కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి శ్రీనివాసరావు, బొర్రా కనకారావు, షేక్ అబ్బాస్, మద్దెల రమేష్, దొంతు సత్యనారాయణ, చీపుకృష్ణ, చిలక బత్తుల చెన్నారావు, కొప్పుల వెంకటేశ్వరావు, బొర్రా శ్రీనివాసరావు, జిల్లెల్ల శ్రావణ్, వేముల నరసింహారావు, వేల్పుల కనకారావు, మారిని శ్రీను, బెజవాడ రాకేష్, మోతుమూడి నరసింహారావు జిల్లెల్ల నరసింహస్వామి,

# శ్రీకోటమైసమ్మ అమ్మవారికి కంఠాహారం వితరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి మండలంలో ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ అమ్మవారికి గురువారం దాతలు కంఠాహారం వితరణ చేశారు. మహబూబాబాద్ జిల్లా ములకనూరు గ్రామానికి చెందిన కడియాల భారతి అమెరికాలో ఉద్యోగం వచ్చిన సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లింపులో భాగంగా రూ.1.25 లక్షల విలువైన బంగారు కంఠాహారంను దాత తండ్రి కోటేశ్వరరావు ఆలయం ట్రస్టీ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులుకు అందజేశారు. ఆలయ అర్చకులు కొత్తలంక కైలాస శర్మ కంఠాహారంకు పూజలు నిర్వహించి అమ్మవారికి ధరింపచేశారు. దాతను ఆలయ అధికారులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది మూడు మోహన్, లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి డిసెంబర్ 7) మండలంలో వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి మండలం పేరుపల్లిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ నేత ప్రకాశ్ మాట్లాడుతూ రూ.లక్షలాది పెట్టుబడి పెట్టిన రైతులకు పంట చేతికొచ్చిన తర్వాత తుఫాన్ తీరని వేదను నింపిందన్నారు. రైతులు మనోధైర్యం చెడకుండా వెంటనే కొత్త ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులను ఆదుకోవటానికి ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, పండిరచిన పంటలకు పంటలకు గిట్టుబాటు ధర చెల్లిం చాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కే.శ్రీనివాసరెడ్డి అలెం చంద్రయ్య, గురవయ్య, వై.జానకి, సంపత్, సుగుణ, వెంకన్న, బైరుమళ్ల లక్ష్మయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

# మండలంలో వరి పంట వర్షార్పణం నీట మునిగిన వరి పంట



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి మండలంలో చేతికి వచ్చి వరి పంట వర్షాణం కావటంతో రైతులు పడుతున్న వేదన వర్ణాతీతంగా మారింది. మూడు రోజులు తుఫాన్తో పోలంలోని వరి తడిసి ముద్దై చేతికి రాని పరిస్థితి ఉంది. పోలం నుండి నీటిని తొలగించటానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. చీమలవారిగూడెంలో రైతు అద్దగోడ ఐలయ్య పోలంలో నీరు నిల్వ ఉండి వరి మెదలు మునిగి పోయిఉన్నాయి. కోసిన వరి మెదలు పోలంనుండి బయటకు తీసినా ధాన్యం రంగుమారటం, మొలకెత్తుతున్నాయని రైతు ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చీమలపాడు ప్రాంతంలో ఈదురు గాలులు, తుఫాను తాకిడికి వరి కంకులు విరిగి నేలపాల్లెనాయి. పంట నేలపాల్లెనా రైతులను ఆదుకోవాలని గిరిజన రైతు ఎరిపోతు భద్రయ్య ప్రభుత్వాన్ని ఆర్థిస్తున్నారు.

# తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలి

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేనీ సుదర్శన్**




కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-మిచౌంగ్ తుఫాన్ వల్ల రాష్ట్రంలో జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతీనెని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకేసారి కుండపోత వర్షాలుకురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని,అధికారుల లెక్క ప్రకారమే సుమారు పదమూడు వేల ఎకరాలు నష్ట పోయాయి. కానీ ఇంకా అంత కంటే ఎక్కువగానే నష్టం వాటిల్లిందని అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నష్టాన్ని అంచనా వేయాలి కోరారు.జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి, శనగ, కంది పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే విధంగా టమాట, వంగ, బీర, బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురౌతున్నారు. కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలిని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వర్ష ప్రభావం ఉందని, వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. దెబ్బ తిన్న రోడ్లు, చెక్ డ్యాం ల మరమ్మతులు చేయించాలని, వాతావరణం మార్పు వలన ప్రజలకి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని,వైద్య సదుపాయాలు మెరుగుపరిచి ప్రజలను కాపాడాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య ,యం జ్యోతి, యం బి నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే ధర్మ,కొండపల్లి శ్రీదర్, నభి,రేపకుల శ్రీను వంశీ, వీర్ల రమేష్ , అర్జున్, భూక్యా రమేష్ ,చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించిన మునిసిపల్ చైర్మన్- కాపు సితాలక్ష్మీ





కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- గురువారం మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన మునిసిపల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతాలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సజావుగా నిర్వహించినందుకు మునిసిపల్ కమిషనర్ ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన నూతన కొత్తగూడెం శాశనసభ్యులు కునంనేని సాంబశివరావు కి శుభాకాంక్షలు తెలిపారు. వారి సలహాలు సూచనలు తీసుకుంటూ కొత్తగూడెం మునిసిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తామని, అధికారులు అందరూ గత ప్రభుత్వంలో ఏ రకంగా సహకరించారో, ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అదే విధమైన సహకారాన్ని అందిస్తూ విధులు నిర్వహించాలని కోరారు. అధికారులు వారికి నిర్దేశించిన విధులను సమయపాలన పాటిస్తూ సకాలంలో నిర్వహించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వారు అన్నారు. ఎన్నికల కోడ్ వలన నిలిపివేయబడిన పనులన్ని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య విభాగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రెండు రోజులుగా భారీ వర్షం కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోయిన మురికి కాలువలను శుభ్రపరిచి, ప్రతి వార్డులలో బ్లీచింగ్, ఫాగింగ్ నిర్వహించి, జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, పారిశుద్ధ్య విభాగానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రఘు, డిప్యూటీ ఇంజనీర్ రవి మునిసిపల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# పెనుబల్లి బ్రిడ్జిని పరిశీలించిన మునిసిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు



**-తాత్కాలిక పనులు చేపట్టండి**

**- అధికారులను చరవాణి ద్వారా కోరిన చైర్పర్సన్**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) - మండలపరిధిలోని పెనుబల్లి పంచాయతీ పరిధిలో గల పెనుబల్లి బ్రిడ్జి తుఫాన్ కారణంగా కృంగిపోవడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హుటా హుటి గా సంఘటన స్థలానికి కౌన్సిలర్లతో కలిసి చేరుకొని పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేయవలసిందిగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని చరవాణి ద్వారా అధికారులను కోరారు. అవసరమైతే కాలినడకన మాత్రమే వెళ్లాలని బండ్లు బ్రిడ్జి పై నుండి నడపవద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికల ముందు కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హై లెవెల్ నూతన బ్రిడ్జికి శంకుస్థాపన చేయడం జరిగిందని దాన్ని ఇటువంటి పరిస్థితులలో వెంటనే బ్రిడ్జి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తుఫాను తగ్గిపోలేదని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే తప్ప బ్రిడ్జి పై నుండి వెళ్ళవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పరమేష్ యాదవ్, ధర్మరాజు, బండి నరసింహ, రుక్మేందర్ బండారి, బిఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, యూసుఫ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలి

-కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్





చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కౌన్సిలర్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య శ్రీనివాస్ అధికారులను కోరారు. కొత్తగూడెం చుంచుపల్లి మండలంలోని రామవరం చిట్టి రామవరం గోధుమ వాగు వాగు గొడ్డు రైతులు విస్తృతంగా పర్యటించారు.వర్షాలతో నీటమునిగిన వరి పంటను, ఆరబోసిన ధాన్యం కుప్పలను, పడిపోయిన ఇంటిని, పాడైన మిర్చి పంటలను కౌన్సిలర్ శ్రీనివాస్ రైతులతో కలిసి పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులైన లిఅనూష ,మమత పాడైన పంటలను చూపించారు. ఈ సందర్భంగా లికౌన్సిలర్‌లి మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంట నీటమునిగేసరికి రైతులు విలపిస్తున్నారని, అప్పుల్లో వున్న రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైయిందన్నారు. అధికారులు తక్షణమే దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కౌలు రైతులు నాయకులు అమ్ములు, రంగమ్మ, సక్రా, శ్రీను, సురేష్, బాబు సింగ్, తవూరియ, శంకర్, బిచ్చు, హనుమ, మంజ, భీము, దసురు, రమేష్, జోదియా, కిషన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారానికి వెళ్లిన డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారలి కార్యక్రమానికి డిసిఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు గురువారం పాల్వంచ నుండి పలువురు నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. రేవంత్ రెడ్డి తో పాటు లిఖమ్మం జిల్లాకు చెందిన మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంత్రులుగా ప్రమాణ స్వీకారానికి హాజరైయ్యారు. ప్రమాణ స్వీకారానికి వెళ్లినవారిలో కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, బాదార్ల జోషి, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ధర్మరాజుల నాగేశ్వరరావు, ధారా చిరంజీవి, డోలి శ్రీను, బాలినేని నాగేశ్వరరావు, కలగట్ల నాగిరెడ్డి, సామా వెంకట రెడ్డి, ఆవుల మధు, ధర్మసూత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణ మాది ఉపాధి మీది.




టేకులపల్లి , సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని సులానగర్ గ్రామంలో స్ట్రీట్ కోర్స్ కే యం ఐ టి సంస్థ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు శిక్షణ తరగతులు ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. సులానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలకు కుట్టు మిషన్లు, ఫినాయిల్, క్యాండిల్, సర్ఫు, తదితర చేతి వృత్తి పనులకు శిక్షణలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత నైపుణ్య శిక్షణ శిబిరం కు స్థానిక ఉపసర్పంచ్ బసవయ్య, టీచర్స్ ఫర్జానా ,మార్తా, రమాదేవి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన దంతోజు. నవీన్ కుమార్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస)-తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బాధ్యతలు స్వీకరించిన మల్లు భట్టి విక్రమార్క ను గురువారం ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ , భట్టి యువసేన ప్రెసిడెంట్ దంతోజు నవీన్ కుమార్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని బట్టి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. హైదరాబాద్ ఎల్.బి స్టేడియం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి ,డిప్యూటీ ముఖ్యమంత్రి . మల్లు బట్టివిక్రమార్కు , రాష్ట్ర మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట రెడ్డి , దూదిళ్ళ శ్రీధర్ బాబు ,తుమ్మ ల నాగేశ్వరావు , పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ,దామోదర్ రాజనరసింహా , కొండా సురేఖ , ధనసిరి అనసూర్య సీతక్క, జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకార మహోత్సవంలో టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుభూక్యా దేవా నాయక్ లు పాల్గొన్నట్లు వేరువేరు ప్రకటనలో తెలిపారు.

## సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి కి పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సంబరాల కార్యక్రమంలో అయిత గంగాధర్ , జలీల్, కొమ్మరాజు విజయ్, ఓలపల్లి రాంబాబు, సత్తార్ ,చాంద్ భాషా, వానపాగుల రాంబాబు, లక్ష్మీ రెడ్డి, కట్టా సోమయ్య, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**–మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఇస్తారంగ వర్షాలు కురవడంతో పలు రకాల పంటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంటలు తుఫాన్ ప్రభావంతో దెబ్బతినడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని తొట్టిపంపు, పెంట్ల, అన్నపురెడ్డిపల్లి పంచాయతీ గ్రామాల్లో గురువారం వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య పర్యటించి అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో వరి, మిర్చి, పత్తి పంటలు దెబ్బతిన్నాయని, పంటల వివరాలను నమోదు చేసుకొని నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. తడిసిన వరి పంట లో నీటిని బయటకు తీసి ధాన్యంపై ఉప్పునీటితో పిచికారి చేయటం వలన మొలకెత్తవని రైతులకు సూచించారు. ఆమె వెంట రైతులు తదితరులు ఉన్నారు.

## భద్రాచలం ఎంపీడీవో ఆఫీస్ లో అగ్ని ప్రమాదం



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం ఎంపీడీఓ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం ఉదయం కార్యాలయం తెరవక ముందే పొగలు రావడం చూసిన కొందరు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుక వచ్చారు. ఈ ఘటనలో కొన్ని ఫైల్సో పాటు ఫర్నిచర్ దగ్ధం అయింది. సమాచారం తెలుసుకున్న భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు రెడ్డి,భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు బిజెపి రాష్ట్ర నాయకులు కుంజా ధర్మారావు అక్కడకు చేరుకుని ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలి%శీ%చారు. విద్యుత్ షార్ట్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు.




## భద్రాచలం గ్రామపంచాయతికి మెటీరియల్ సప్లై చేయుటకు టెండర్ల ఆహ్వానం

**– గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు**

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) – 2023-24 సంవత్సరానికి గాను భద్రాచలం గ్రామపంచాయతీ అవసరమైన మెటీరియల్ను 31-3-2024 వరకు సప్లై చేయుటకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి బుధవారం మీడియాకు వెల్లడించారు. పంచాయితీకి అవసరమైన పారిశుద్ధ్య మెటీరియల్, ఎలెక్ట్రికల్ మెటీరియల్, నీటిసరఫరా మెటీరియల్ స్టేషనరీ, ఉత్సవములకు ట్రాక్టర్లు, డోజర్, జెసిబి, ప్రోక్లైన్, కిరాయికి (రెంట్) 31-3-2024 వరకు సప్లయ్ చేయవలసి ఉంటుందన్నారు. ఈ నెల 18 న ఉదయం 10.30 గం. నుండి మధ్యాహ్నం 02.00 గం వరకు టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. టెండర్లపై ఆసక్తి కలవారు పూర్తి వివరాల కొరకు భద్రాచలం గ్రామ పంచాయితీ కార్యాలయంలో కానీ ఫోన్ నెంబర్లు. 9642324789 - 8639981478 కానీ సంప్రదించాలని వారి ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో అదరగొట్టిన మాన్విక్

**-అభినందించిన ప్రిన్సిపాల్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – ఇటీవల హైదరాబాదు జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ లో జరిగిన తెలంగాణ సబ్ జూనియర్ వింటర్ స్విమ్మింగ్ జూనియర్ ఛాంపియన్ షిప్2023 పాల్వంచ నవభారత్ స్కూల్లో 4 క్లాస్ చదువుతున్న గంట మాన్విక్ ఈనెల 5 6 తేదీల్లో హైదరాబాద్ జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ లో జరిగిన కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచారు. 50 మీటర్స్ బటర్ఫ్లై భాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వి శ్రీనివాస్ రెడ్డి గంట మాన్విక్ ను అభినందించారు. స్విమ్మింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ హనుమంత రాజ్, సిమ్మింగ్ కోచ్ లు శామ్యూల్, రాంబాబు, శామంత్, ఉపాధ్యాయిని సంధ్య అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## ఈవిఎం అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు తెలపండి

**–ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ఈవిఎం అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.గురువారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మత్తులు నిర్వహణకు, అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. గోదాం చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాములో ఉన్న ఈవిఎం మెటీరియల్ పరిశీలించి పటిష్ట పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్ అండ్ బి ఈ ఈ భీంలా, ఆర్డిఓ శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, డి ఈ నాగేశ్వరరావు, ఎన్నికల విభాగం డిటి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని ములుగుగూడెం,అంబేద్కర్ నగర్,రాంపూర్ గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలను నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తక్షణమే పంట నష్టపోయిన రైతులను కలిసి వివరాలను తెలుసుకొని నష్టపరిహారం అదే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అకాలంగా కురిసిన ఈ వర్షం వల్ల రైతుల పెద్ద ఎత్తున నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు పంట చేతికి వచ్చే సమయంలో ఒక్కసారిగా తుఫాన్ తాకిడికి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని అన్నారు రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని,పంట నష్టపోయిన రైతులకు ఏకరానికి రూ 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అమర్లపుడి అజయ్,పులిచర్ల వెంకటేశ్వర్లు, వేముల మరేశ్వరారావు,వంగా చెన్నరావు,చిల్లపల్లి వెంకటేశ్వర రావు,దోమందుల శంకర్ పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఆఐకేఎంఎస్ బృందం



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )-గత నాలుగు రోజులుగా మిచౌంగ్ తుఫాను వలన ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, ఆఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ లు డిమాండ్ చేశాయి. ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం పండించిన మిర్చి పంట, వరి ధాన్యం, పత్తి పంట నీట మునిగి తీరని నష్టాన్ని మిగిల్చాయన్నారు. మిర్చి తోటలు మొత్తం నేలకు వరిగి చచ్చిపోతున్నాయన్నారు. కోతకు వచ్చిన వరి ధాన్యం తడిసి మొక్కలు ఎత్తుతున్నాయన్నారు. రైతాంగం కోట్లాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి సేద్యం చేస్తున్నారన్నారు. పంట చేతకొచ్చే క్రమంలో తుఫాను రూపంలో అకాల వర్షాలు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయన్నారు .రైతాంగం ఆవేదనతో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వ్యవసాయ శాఖ వారిని ఉద్యానవన శాఖ వారిని అప్రమత్తం చేయాలని కోరారు. ఎన్నికల పేరుతో ఆపిన రైతు బంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోలి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు ఎట్టి నరసింహారావు, కల్తి వెంకటేశ్వర్లు పోలారం సర్పంచ్ సొరాటక్క, డివిజన్ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు కొండపానేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో బ్లీచింగ్ పనులు చేయించిన ఎంపీఓ




పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం గ్రామపంచాయతీ ల బాధ్యత అని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది పినపాక మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు, ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పనులను చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అకాల వర్షాలతో గ్రామాలలో నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు, నేత్ర వైద్యులు సంజీవరావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినందున మండల కాంగ్రెస్ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు, సర్పంచ్ బోడ పద్మ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రి కావటం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆయన క్యాబినెట్లో మంత్రి పదవులు ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనపనూరి జమలయ్య, యాదాల వెంకటేశ్వర్లు, చల్ల వెంకట్రావు, దారావత్ వెంకటేశ్వర్లు, చల్లా లక్ష్మణరావు, కొమరయ్య, రాంబాబు, మహిళా నాయకురాలు రంజా బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పేటలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ క్యాబినేట్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో స్థానిక రింగ్రోడ్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణసంచా కాల్చుతూ మిఠాయిలు పంచుకున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం, జిల్లాకు చెందిన మల్లుభట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతో సంతోషాన్ని తెలిపారు. కాంగ్రెస్ వల్లనే బంగారు తెలంగాణా సాధ్యం అనీ అది సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మాత్రమే సాధ్య పడుతుందని జై కొట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావటానికి కారణమైన నాయకులకి, కార్యకర్తల కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, సర్పంచ్ అట్టం రమ్య, ఉప సర్పంచు రెమల్ల కేదరనాథ్, ఎంపిటిసి వేముల భారతి, నండ్రు రమేష్ చిన్నంశెట్టి సత్యనారాయణ, సిపిఐ నాయకులు సయ్యద్ సలీమ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సైనికులు దేశ సంరక్షకులు -కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- దేశ ప్రజల సంరక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఫ్లాగ్ డేని పురస్కరించుకుని సైనుకులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ సైనికులు ఐడివోసీలోని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1949 సంవత్సరం నుండి దేశాన్ని కాపాడేందుకు వీరమరణం పొందిన ,పోరాటాన్ని కొనసాగించిన అమరవీరులు , విధి నిర్వహణలో సిబ్బంది ఉన్న గౌరవించటానికి డిసెంబర్ 7వ తేదీని దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని చెప్పారు. సైనికులు దేశం యొక్క గొప్ప ఆస్తులలో ఒకరని వారి సేవలకు సెల్యూట్ అన్నారు. సైనికులు దేశ సంరక్షకులని ప్రజలను కాపాడటానికి తమ ప్రాణాలను సైతం తృణప్రాయం చేస్తారని చెప్పారు. సైనికులు తమ జీవితంలో ఎన్నో త్యాగాలు చేశారని, మాతృభూమి సేవలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు మనం ఎప్పటికీ రుణపడి ఉండాలని చెప్పారు. విధులు నిర్వహణలో త్యాగంలో కీలక పాత్ర పోషించిన వారి కుటుంబాల పట్ల కూడా మన అభిమానాన్ని చాటుకోవడం మన కర్తవ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# పైసలే పరమావధి... ప్రయాణికులపై మమకారం ఏదీ...???

**-డ్రెయున్ పై షెడ్డు నిర్మాణం...**
**-అ సాంఘిక కార్యకలాపాలకు నిలయంగామారిన వైనం**
**-భద్రాచలం ఆర్‌టీసి అధికారుల తీరుపై విమర్శలు**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం ఆర్‌టీసి అధికారులకు పైసలు మీద ఉన్న శ్రద్ధ, ప్రయాణికులపై లేదు అనే విమర్శలు వస్తున్నాయి. ఆర్ టీ సి బస్టాండ్ ఎదురుగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. షాపింగ్ కాంప్లెక్స్ పక్కనే చిన్న జాగా ఉండటంతో అక్కడ ఒక బట్టల దుకాణం వెలిసింది. దీనిపై ఐదు సంవత్సరాలు క్రితం షాప్స్ దక్కించుకున్న కొందరు ఆర్‌టీసి అధికారులకు పిర్యాదు చేశారు. లక్షలు వెచ్చించి మేము షాప్స్ నిర్మించుకుంటే మా పక్కనే ఎటువంటి అద్దె చెల్లించకుండా దుకాణాలు పెట్టడం వలన నష్టపోతున్నామని అధికారులకు పిర్యాదు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన బట్టల దుకాణం తీపించడానికి అదే ప్లేస్ వెనుక తాత్కాలికంగా షెడ్డు నిర్మించేందుకు ఒక వ్యక్తికి అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది. అయితే సదరు వ్యక్తి రేకుల షెడ్డును ప్రధాన డ్రైన్ పై నిర్మించాడు. కేవలం ఆ షెడ్డును బట్టల దుకాణం కాళీ చేపించిందానికే నిర్మించారు. అనంతరం తీసివేయాలని అధికారులు పేర్కొన్నారు. అయితే ఐదు సంవత్సరాలు పూర్తి అయినా ఆ షెడ్డును తొలిగించకుండా అలాగే ఉంచి, ఆ షెడ్డుకు టెండర్ పిలిచినట్లు తెలిసింది. ఈ షెడ్డు కాంప్లెక్స్ లో నిలిపిన బస్సులకు, మెయిన్ రోడ్ కు మధ్యలో ఉండటంతో రాత్రి సమయాలలో అసాంగిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. డ్రైన్ క్లీన్ చేయడానికి కూడా అడ్డంగా మారింది. ఇక్కడే పలువురు మూత్ర విసర్జన చేయడంతో ఈ ప్రాంతం దుర్వాసన వెదజల్లుతూ.. ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఆర్‌టీసి అధికారులు వెంటనే చర్యలు తీసుకుని డ్రైన్ పై నిర్మించిన తాత్కాలిక షెడ్డును తొలిగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# కుటుంబంపై తుఫాన్ దాడి





**-నీట మునిగిన ఇల్లు..పడిపోయిన గోడలు**
**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)– బంగాళఖాతంలో ఏర్పడ్డ మీచౌంగ్ తుఫాన్ ధాటికి గత మూడు రోజులుగా కుండపోతగా వర్షాలు పడ్డాయి. తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట పంచాయతీలో ఓ కుటుంబంపై తీవ్ర ప్రబావాన్ని చూపింది. భారీ వర్షం ధాటికి ఇంట్లోకి మోకాళ్ళ లోతు నీరు చేరగా, ఈదురు గాలులకు పెంకులు పొడై కురుస్తుంది. అంతే కాకుండా వర్షానికి గోడలు నాని పడిపోయాయి. వివరాలకు వెళ్తే. పట్టణంలోని దంబాబత్తుల వీధిలో నివాసం ఉంటున్న దండాబత్తుల వెంకటరావు, సత్యనారాయణలు తమకున్న ఓ పాత పెంకిటింట్లో నివాసం ఉంటున్నారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో కాయకష్టం మీద జీవనం సాగిస్తున్నారు. అయితే తుఫాన్‌తో భారీ వర్షం పడటంతో ఇంట్లోకి వరద నీరు భారీగా చేరింది. అంతే కాకుండా పాత పెంకిటిల్లు కావడంతో గోడలు వర్షానికి నాని ఓ పక్క పడిపోయింది. వర్షం తగ్గినప్పటికి వరద నీరు ఇంకా బయటకు వెళ్ళక పోవడంతో గోడలు నానుతున్నాయి. ఈ క్రమంలో ఆ కుటుంబం బిక్కుబిక్కు మంటు గడుపుతున్నారు. ఇప్పుడు కూలుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, పునరావసం కల్పించాలని కోరుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా గృహానికి ఇందిరమ్మ ఇళ్ళు పథకం ద్వారా ఆదుకుంటుందని ఆశిద్దాం.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



సూర్య, టేకులపల్లి (మేజర్ న్యూస్)– వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలని ఎస్సై బత్తిని రంజిత్ కుమార్ అన్నారు. మండలంలోని బోడు గ్రామంలో రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించకుండా ప్రయాణించవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, షీటీముల పనితీరు, సైబర్‌నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం షీ టీములను ఏర్పాటు చేసిందని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ప్రజలను అనేక రకాలుగా మోసం చేయడం జరుగుతుందని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తుల వీడియో కాల్స్‌కు స్పందించరాదని, పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్‌లకు వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో బోడు పోలీస్ స్టేషన్ సిబ్బంది, యువకులు, ప్రయాణికులు సమాచారాన్ని తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)– ఇటీవల సంభవించిన మీచౌంగ్ తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులను నూతన ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కోరారు. గురువారం తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పరిశీలించారు. తుఫాన్ తాకిడికి వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టపోయారని అన్నారు. ఈ పంటలు అన్నింటినీ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, ప్రజాప్రతినిధులు సందర్శించి రైతులకు భరోసా ఇవ్వాలని అన్నారు. చేతికందిన పంట పాడవ్వడంతో అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు మనో వేదనలో ఉన్నారని వాపోయారు. సన్న చిన్న కారు రైతులను ఆదుకుని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం చేయూతను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి చిరంజీవి, మండల నాయకులు సొడెం ప్రసాద్, తగరం జగన్నాథం, కలపాల భద్రం తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితోనే ఇల్లందు కాంగ్రెస్ గెలుపు.



టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– సమిష్టి కృషితోనే ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు గుగులోతు రామచందర్ గురువారంఅభిప్రాయపడ్డారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపుకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు, మిత్రపక్షల నాయకులకు ,మహిళా, విద్యార్థి, యువజన కార్మిక, ఆదరించిన అన్ని వర్గాల ప్రజలకు విప్లవ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు .సహకరించిన మండల నాయకులు అయిత శ్రీరాములు ,ఎజ్జు భాస్కర్, గుగులోతు శ్రీను, వాసం భద్రయ్య ,బానోతు వీరన్న, తేజావత్ లక్ష్మణ్ ,ఇస్లావత్ రవీందర్, తేజావత్ మధు ,వి సతీష్ ,ఈసం నరేష్ ,వాసం నరేందర్, చింత కోటి, ఈసం కృష్ణ, చింత కన్నయ్య, గుగులోతు సోనీ, అరుణ, భారతి ,విజయ ,మణి ,సుగుణ, దేవమ్మ ,శ్రావణి ,సంధ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

# తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)–గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని న్యూడెమోక్రసీ టేకులపల్లిమండలకార్యదర్శికల్తి.వెంకటేశ్వర్లు,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తుఫాను వలన నేలమట్టమైన పత్తి ,మిరప ,వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించామన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా ఎకరానికి 50,000 చెల్లించాలని కోరారు. తక్షణమే నూతన ప్రభుత్వం అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామచందర్, వినోదు, రమేష్, పొట్టయ్య, లక్ష్మి, ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

